# ముఖ్యమంత్రి కార్యాలయం

# తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన -2 తేది: 29-04-2015

వచ్చేఏడాది యాసంగి ( సెకండ్ క్రాఫ్ ) పంటలు పండించుకునేందుకు పగటి పూట 9 గంటలు విద్యుత్ సరఫరా చేసేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు ఆదేశించారు. రాష్ట్రంలో ప్రస్తుత విద్యుత్ పరిస్థితి, భవిష్యత్ డిమాండ్-సరఫరా, నల్గొండ జిల్లాలో నిర్మించతలపెట్టిన థర్మల్ విద్యుత్ ప్లాంటు తదితర అంశాలపై క్యాంపు కార్యాలయాల్లో ముఖ్యమంత్రి అధికారులతో సమావేశమయ్యారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాజీవ్ శర్మ, ముఖ్యకార్యదర్శి నర్సింగ రావు, జెన్కో సిఎండి ప్రభాకర్ రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు. నల్గొండ జిల్లా దామరచర్ల లో నిర్మంచే థర్మల్ విద్యత్ స్టేషన్ కు ''యాదాద్రి థర్మల్ స్టేషన్'' అనే పేరు ఖరారు చేశారు. త్వరలోనే పవర్ స్టేషన్ కు శంఖుస్థాపన చేస్తామని చెప్పారు.

ప్రస్తుతం తెలంగాణలో 4320 మెగావాట్ల విద్యత్ అందుబాటులో వుందని, వచ్చే ఏడాది మార్చి చివరి నాటికి మరో మూడు వేల మెగవాట్ల విద్యుత్ అదనంగా అందుబాటులోకి వస్తుందని సిఎం చెప్పారు. ఎన్ టి పి సి జజ్జర్ నుంచి 150, సిజిఎస్ ద్వారా 290, గాయత్రి థర్మల్ పవర్ నుంచి 810, భూపాలపల్లి కెటిపిసి నుంచి 600, సింగరేణి జైపూర్ నుంచి 1200 మెగావాట్లు అందుబాటులోకి వస్తాయన్నారు. వీటితో పాటు హైడల్ విద్యుత్ కూడా అందుతుందన్నారు. ప్రభుత్వ లక్ష్యాలకు తగినట్లుగా, ప్రజల అవసరాలకు అనుగుణంగా విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది పనిచేస్తున్నారని ముఖ్యమంత్రి అన్నారు.

వచ్చేఏడాది మార్చి నాటికి ఏడు వేల మెగావాట్ల విద్యుత్ అందుబాటులో వుంటుందని, అప్పుడు రైతులకే మొదటి ప్రాధాన్యత ఇచ్చి పగటి పూట తొమ్మిది గంటల విద్యుత్ సరఫరా చేయాలన్నారు. 2016 నాటికి విద్యుత్ కొరత లేని రాష్ట్రంగా మారుతుందని, 2018నాటికి తెలంగాణ మిగులు విద్యుత్ రాష్ట్రంగా మారుతుందని చెప్పారు.

---

సిపిఆర్ఓ టు సిఎం